దారి యెటు?

బలిజేపల్లి బాలకృష్ణశాస్త్రి

సుందరరావు గారింట్లో పెళ్ళి మహోత్సవం గా బరుగుతుందని అందరూ అనుకుంటూనే ఉన్నారు. అవునుమరి-లక్షాధికారుల యిండ్లలో పెళ్ళిళ్లు ఎట్లా జరుగుతాయి? అంగుకనే యింకొక మూడు నెలలకు పెళ్లనగానే డోళ్లో హడావిడి యెక్కువయింది. ఆదికాక సుందరరావుగారంటే ఆ డోళ్ళో యెవరికి తెలియదు? ఆయన యం. పి. గా నిలబడతాడుగాని, నిలబడితే ఇండియా పి. యమ్. అయేవాడేనని ఆయన నెరుగున్నవాళ్ళనటం అబద్ధం కాదని మనం ఒప్పుకునితీరాలి!

దాన్ని తైరు అనండి, ఆయిస్ అనండి, పలలో వేసికోటం అనండి - ఎట్లా తే నేం గాని మొత్తానికి దానికోసమే అనుకుంటూ-గవర్నమెంటుగారి దగ్గర్నుంచి కలెక్టరుగారి వరకున్నూ, ఈపారి ఆయన ఎలక్షన్లలో నిలబడితే యెవరయితే యీయనకి చుక్కలో పోట్లిప్పించగలరో వారికిన్నీ, పోజురాయళ్లకిన్నీ, యింకా యింకా తదితరులకున్నూ అలాఅలా వెళ్లాయి శుభలేఖలు!

శుభలేఖ లెన్ని పోతే నేం, ఎక్కడికి పోతే నేం, ఎవరికి పోతే నేంగాని, పెళ్ళి రోజున మాత్రం ఒక మూటయేడ్రెండుకి తక్కువ కాకుండా ఆగాయి ఆయన యింటి ముందర కార్లు. ఇక మనుషుల సంగతి చెప్పనక్కర లేదుగా!

ఇక రేపనింగు రోజులు ... సుందరరావు గారికి తెలియదా?... తెలుసు! కాని వాళ్లందరికి తిండి ఎక్కడనుంచి తెచ్చిపెడతాడు?... రేపనింగువాళ్లు తన కార్లకి ఎలాటుచేసిన బియ్యం తప్ప మిగిలినవి ఎక్కడనుంచి వస్తాయి? అవునులేండి పెండ్లికోసం స్పెషల్ పర్మిట్లు యిస్తారుగా మరి, కొదుకొదు. తప్పతప్పు. అవిమాత్ర మెంతమందికి సరిపోతాయి? ఇది సమస్యే!

ఏది యెట్లాగయితేనేం పెళ్ళిలో బియ్యం వాడుక మాత్రం రేపనింగు అమల్లో లేనట్లుగానే, భారత (స్వతంత్ర!) దేశంలో అకలి మరణాలు లేనట్లుగానే, బీదు భూములు లేనట్లుగానే, ప్రాజెక్టులన్నీ నిర్మించినట్లుగానే, ముష్టి గారి కలలు ఫలించినట్లుగానే జరిగింది.

ఆ రాత్రి మొదటి పంక్తిలో వందలాదిజనం కూర్చుని, తిన్నంత తిని పాడేసినంత పాడు చెయ్యటమనే పద్ధతికి ప్రారంభోత్సవం చేసే ముందు సుందరరావుగారికి ఒక విజిటింగ్ కార్డు, కొదుకొదు పేరూ, అడ్రసూ వ్రాసి ఉన్న ఒక కాగితం అందజేయబడింది.

దానిమీద, సి. కుటుంబరావు, చెకింగ్ ఆఫీసర్, రేపనింగు ఆఫీసు, అని వ్రాసి ఉంది.

"కుటుంబరావా? అతన్ని నేను పిలవలేదే? అయినా ఎందుకొచ్చాడో యేమిటో. భోజనం పెట్టి పంపిద్దాం... ఏమీ అనుకోకుండా" అని సుందరరావుగారు లేచి, లేనిపోని మందహాసం తెచ్చుకొని, మెర్క్యురీ లైట్లలో జిగేలుమనే తన వస్త్రాలని ఒకమాటు చూచుకొని మురిసిపోయి, పాట్ట తిప్పుకుంటూ వీధిలో అనుమీద కూర్చుని, చిరిగిన బొడుగులాగు, చిరిగి మాసినచొక్కా, మాసిన గడ్డంతోఉన్న మనిషి దగ్గిరకువచ్చి, లోపల అసహ్యంగా ఉన్న ప్లేటుకి బయటికి మందహాసం కనపరుస్తూ "మీకు శుభలేఖ అందలేదూ? ప్రొద్దున రాలేదు, అందుకని అడుగుతున్నా" అని లో పల కి తీసికొని పోయారు. కుటుంబరావుగారు మాట మాటాడక తిన్నచోట రావటంతో నే సుందరరావుగారు ఫరవాలేదులే అనుకోటం, వారిలో అదొక విధమయిన గర్వానికి సన్నిహితమయిన గుణం ప్రజ్వరిల్లటం ఒక్కమాటుగా జరిగాయి.

కాని పంక్తిలో కూర్చునిఉన్న జనాన్ని చూసి కుటుంబరావు తాను కూర్చోకుండా, సుందరరావుగారిని బయటకి పిలిచి, తాను భోజనం చెయ్యనట్లుగా యేదో మాట్లాడ

బోవటం, తర్వాత యిద్దరూ బయటకిపోవటం, అందరికీ ఆశ్చర్యాన్ని కల్గించింది. కొని వాళ్లు మాత్రం వాళ్ళగోడవని భంగపరచుకోలేదు.

చివరికి యెట్లాగయితేనేం సుందరరావుగారికి, తన కొంప, ఎవరెస్టు అనుకుంటే తన కొంప, మునిగిందని తోచింది. తనమీద కేసు పెట్టాడూ! స్టేటుమెంటుగూడా తీసుకొన్నాడు. ఎవరికీ లొంగని తాను ఆతనికి లొంగి స్టేటుమెంటు గూడా రాసి యిచ్చాడే! ఆరిపాడి సిగతరగా. రెండువందలకి గూడా లొంగండే! "ఏదో చెడిపోతావబ్బాయి. పెద్ద సంసారంగల వాడివి"ని తానే నచ్చ చెప్పలేకపోయాడే!

ఆప్పుడే వాళ్ళింటికి వచ్చాడు తన ప్రాణ మిత్రుడు సర్కిల్ భుజంగరావు ... సెభాష్! సుందరరావు బుట్ట అంటే బుట్ట తన హ్యాట్ పెద్దది. అంతకంటె పెద్దది సర్కిల్ భుజంగ రావుగారిది.

మొత్తానికి అప్పుడే ఆరోడ్డు మలుపు తిరిగి కొళ్ళిడ్చుకుంటూ పోతూన్న కుటుంబరావుని, ఫోర్ నాట్ టూ చేతయితేనేం టూ నాట్ ఫోర్ చేతయితేనేం మళ్ళా యింటికి రప్పించారు యిద్దరూ కలసి. "ఆబ్బాయ్ కేసు పెట్టే పెట్టావుగాని భోజనం మాత్రం చేసి పో" అన్నట్లుగా మాట్లాడి, రెండో పంక్తిలో మనిద్దరం భోంచేద్దాం అని ఆపేశాడు సుందరరావు కుటుంబరావుని. భుజంగరావు మాత్రం ఒక మాటు బయటికి వెళ్ళాడు, ఎందుకో గాని.

కుటుంబరావు ఆరాత్రి పదకొండు గంటలకి, తన విద్యుక్తధర్మం నిర్వర్తించుకొన్నానన్న సంతోషంతోనూ, వాళ్ళింట్లో యెందుకు భోజనం చేశానా అనే విచారంతోనూ ఇంటికి చేరుకున్నాడు.

కాని ... తోపల ఉన్న ఒక బస్తా బియ్యం, ఆరబస్తా పంచదార చూసి ఆశ్చర్యపోయాడు! పైగా "ఎవరో పంపించారని చెప్పి పడేసి వెళ్ళారు. ఎమో మీతో రోజూ 'చేతిలో ఉన్న పని. ఎదో చూడండి' అని మొరపెట్టుకుంటున్నా కూడా, సగం కడుపు కొల్చుకొని మీరు పదుకొని మమ్మల్నీ పదుకో బెడుతున్నారు-యెవో యివ్వాళ్ల యెందుకో పంపించారు కొబోలు అని అనుకుంటున్నా" అని ఆతని ఆర్ధాంగి అనటం ఆతనికి మరీ ఆశ్చర్యం కలిగించింది. మనసు ఆలోచనలో పడ్డది.

చివరికి నచ్చాడు రబ్ ఇన స్పెక్టర్ సన్యాశిరావు "మూరు ఆరెస్టు చేయబడ్డారు" అంటూ, వెల్లంతో గొల్లుమంది. "పట్టపగలదోపిడీ చేద్దాం అనుకున్నా రాశిసిగ్గులేదూశిఒకేయ్ ఒన్ ఫార్టీటూ" అనిసన్యాసిరావుగారంటూండగానే మళ్ళీలోవున్న 142నిమిషాసి కుటుంబరావుభార్య "ఆదినో ఆయుకేనండి తెచ్చి పడేసింది" అని అనటంతో కుటుంబరావుకంతా అర్థమయింది. తన గోలకొని, యింట్లో గోలకొని విసేవాడు తన చుట్టుపక్కల లేడని తనకు తెలుసు.

ఇప్పుడు మళ్లాతాను సుందరరావు గారింట్లో ఉన్న సర్కిల్ భుంజగరావు ముందర నిలబడి ఉన్నాడు. "ఏమయ్యా, నీ వెంత నీ ఉద్యోగ మెంతా? సుందరరావుగారిమీద కేసు పెట్టొచ్చావ్!" అని అంటున్నాడు భుజంగరావు. మాటలు తూలాలవుతున్నాయి. సుందరరావు తాను బుక్ చేసినప్పుడు "షే క్స్పి యరు" మొహం వేసిన ఆ సుందరావు విపరు నవ్వు నవ్వుతున్నాడు! "అన్యాయం! భుజంగరావు గారూ! అన్యాయం! నేనేమీ యెరగను. నాకు తెలీకుండా ఎవరో నాటకమాడారు. కొంచెం ఆలోచించాలి" అని తాను అనక తప్పిందికాదు. "ఆ, ఆ, దారిలో పడ్డావు. ఇప్పుడు నీ ప్రాణ, మానాలు నా చేతిలో ఉన్నాయ్! జాగ్రత! సుందరరావుగారిమీద కేసు ఉపసంహరించుకో. జేబులో కాగితాలు తియ్యి. ఆరికార్డు చించి పారెయ్. హూ"

మొత్తానికి సుందరరావు గారిమీద కేసు మాత్రం లేదు. కుటుంబరావింట్లో బియ్యం పంచదార బస్తాలు కూడా లేవు. కొని మరునాడు కేషనింపు ఆఫీసరు ఫించి తనకి వార్నింగు మాత్రం యిచ్చాడు. తనమీద పై వాళ్ళకి చెడామడా రాస్తాడుట. తన పని "సా"క్రమంగానిర్వర్తించాలట. ఘోరం!

బీచిమీద నడుస్తున్న కుటుంబరావు "రామ రాజ్యానికి దారి యిదేనాఁ?" అని అనుకుంటూ సముద్రమువైపు ఆకాశంలోకి చూస్తూ ఒక్కసిట్టూర్పు విడిలాడు.